క్లుప్తంగా

సులభతర బోధన అందించాలి


ఎండీఎంను పరిశీలిస్తున్న ఎంఈఓ, కాంప్లెక్స్ చైర్మన్‌లు

స్వర్ణపాలెం (కారంచేడు): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అవసరమైన సులభతరమైన విద్యా బోధనలు చేయాల్సి ఉందని ఎంఈఓ ఎంవీ సత్యన్నారాయణ అన్నారు. బుధవారం మండలంలోని స్వర్ణపాలెం ప్రాథమిక పాఠశాలను వార్షిక తనిఖీల్లో భాగంగా విజిట్ చేశారు. ఉదయం అసెంబ్లీ సమయం నుంచి ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్న తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కొడవలివారిపాలెం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఏ. ఉమామహేశ్వరరావు, హెచ్‌ఎం ఎస్ నరశింహారెడ్డి, పారి కోటేశ్వరరావు, కుకింగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎంఆర్పీఎస్ సమావేశాన్ని జయప్రదం చేయండి

అద్దంకి: ఎంఆర్పీఎస్ అనుబంధ సంఘాల ఉమ్మడి ప్రకాశం జిల్లా సమావేశాన్ని మార్చి 2వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు సంఘ నాయకులు బుధవారం తెలిపారు. ఎంఆర్పీఎస్ జాతీయ నేత మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఎంఎస్పీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బి. లక్ష్మీ నరసయ్య, టి. ఆనంద్, ఏ. ప్రకాశ్, నరేంద్ర, ఆమోసు, రమేశ్, చక్రవర్తి, ఆంటోని, బుల్లియ్య, తేళ్ల శ్రీనివాసరావు, రాము, జె. సుబ్బారావు పాల్గొన్నారు.

మాదిగ ఉపకులాల ఆత్మీయ సభకు తరలిరండి

బల్లికురవ: అద్దంకిలో ఈనెల 28న అంబేడ్కర్ భవనంలో జరిగే మాదిగ ఉపకులాల ఆత్మీయ సభకు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల బాధ్యులు ప్రత్తిపాటి నాగయ్య మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం బల్లికురవలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ హాజరవుతారని పిలుపునిచ్చారు.

రిజిస్ట్రేషన్లు త్వరగా పూర్తి చేయండి

చీరాల టౌన్: నిరుపేదలకు కలగా మిగిలిన సొంతింటి కలను సాకారం చేసి జగనన్న కాలనీల్లో ఇంటి పట్టా, ఇంటి నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్లను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో ఎం.శోభారాణి ఆదేశించారు. బుధవారం మండలంలోని ఈపురుపాలెం, తోటవారిపాలెం, కొత్తపాలెం గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తున్న 'జగనన్న పేదలందరికీ ఇళ్లు' రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఎంపీడీవో పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సొంతింటిని అందించడంతో పాటు రిజిస్ట్రేషన్ చేయించి డాక్యుమెంట్లు అందించడం చారిత్రాత్మకమన్నారు. సచివాలయాల వారీగా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ అర్జీలు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో వెంట పంచాయతీల సెక్రటరీలు, సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు ఉన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

మేదరమెట్ల: కిరాణా దుకాణానికి వచ్చిన గుర్తు తెలియని మహిళ.. యజమాని మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని పోయిన సంఘటనపై మేదరమెట్ల పోలీసులు కేసు నమోదు చేసినట్లు బుధవారం తెలిపారు. మేదరమెట్ల - తమ్మవరం రోడ్డులో గల లక్ష్మీ కిరాణా షాపులోకి మంగళవారం రాత్రి గుర్తుతెలియని మహిళ వచ్చి గ్లాసులు కావాలని అడిగింది. సాతులూరి లక్ష్మి గ్లాసులు ఇస్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును దుకాణానికి వచ్చిన మహిళ లాక్కొని మోటారు బైకుపై పరారీ అయింది. కొంత భాగం తెగిపోగా.. మరికొంత భాగం మహిళ లాక్కుపోయిందని ఎస్‌ఐ ఎ.చంద్రశేఖర్ తెలిపారు.

దేశానికే ఆదర్శం వలంటరీ వ్యవస్థ


వలంటీర్ సేవా వజ్ర నాగలక్ష్మిని సన్మానిస్తున్న హనిమిరెడ్డి

జె.పంగులూరు: రాష్ట్రంలో జగనన్న అమలు చేస్తున్న వలంటీరీ వ్యవస్థ దేశానికే ఆదర్శం అని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పంగులూరు టీటీడీ కళ్యాణ మండపంలో బుధవారం గ్రామ వార్డు, సచివాలయ వలంటీర్లకు సేవా పురస్కార కార్యక్రమం ఎంపీడీఓ మృత్యుంజయబాబు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ పానెం చిన హనిమిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 875 మంది సేవా వజ్ర, 4150 మందికి సేవా రత్న, 2,50,000 మందికి సేవా మిత్ర అవార్డులతో సన్మానించామన్నారు. ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి వలంటీర్లకు జగనన్న ఇచ్చిన ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ప్రతి వలంటీరు కష్టపడి పనిచేస్తే 175కి 175 సీట్లు సాధించడం పెద్ద సమస్యేమీ కాదన్నారు. ఈ పాటికే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికలకు అన్ని విధాలా క్యాడర్‌ను సిద్ధం చేశారన్నారు. వలంటీరీ వ్యవస్థ, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు వంటివి ఏర్పాటు చేసి పార్టీకి ఎన్నికల నిర్వహణ సులభ తరం చేశారన్నారు. ప్రతి వలంటీరీ తమ పరిధిలోని గృహాలను జల్లెడ పట్టి, టీడీపీ వారికి సైతం పథకాలను వివరించి వైఎస్సార్ పార్టీకి అనుకూలంగా ఓటు వేసే విధంగా మార్చాలని సూచించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో జగనన్న చూపిన మార్కును, రాబోవు ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే అద్దంకి నియోజకవర్గంలో నేను నా మార్కును చూపిస్తానన్నారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తానన్నారు. అద్దంకిలో ఇంజినీరింగ్ కళాశాలతో పాటు, 100 పడకల ఆసుపత్రిగా తీర్చి దిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మొన్నటి వరకు ఇన్‌చార్జ్‌గా చేసిన వారు దోచుకోవడం దాచుకోవడం వంటి మాత్రమే చేశారన్నారు. అద్దంకి నియోజకవర్గ ఎంఎల్‌ఏ రవి ఒక పెద్ద మాయల మరాఠీ అన్నారు. అతనితో స్నేహం చేసే వారు చెబితే విన్నానని తెలిపారు. అతని మాయలతో ఉన్నవి లేనివి సృష్టించి మాయ చేస్తాడన్నాడు. ఆయన మాయ మాటలు నమ్మి నియోజకవర్గ ప్రజలు ఆయనకు పట్టం కట్టారన్నారు.

అద్దంకిలో నిరుద్యోగ సమస్య చాలా ఎక్కువగా ఉందన్నారు. ఈ నెల 27న అద్దంకి పార్టీ కార్యాలయంలో ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ హైస్కూలులో జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, మాజీ ఎంపీపీ జంపాని రవిబాబు, పంగులూరు గ్రామ సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, బీసీ సెల్ కన్వీనర్ చక్రవరం భాస్కర్‌రాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ సందిపోగు బుజ్జి, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు స్వయంపు సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు యల్లమందరావు పాల్గొన్నారు.


కొరిశపాడులో పత్రాలు అందజేస్తున్న పానెం చిన హనిమిరెడ్డి, అధికారులు


సమావేశంలో పాల్గొన్న వలంటీర్లు


యర్రంవారిపాలెంలో వలంటీర్‌ను సత్కరిస్తున్న సర్పంచ్ మాధవి

నిస్వార్థ సేవా పరులు వలంటీర్లు

కారంచేడు: పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించడంతో పాటు, అనేక సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న మన గ్రామ వలంటీర్లు నిస్వార్థంగా పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ ఈపూరి మాధవి అన్నారు. బుధవారం ఆదిపూడి క్లస్టర్ పరిధిలోని యర్రంవారిపాలెం, ఆదిపూడి, తిమిడెదపాడు, పోతినవారిపాలెం గ్రామాల వలంటీర్లుగా ఉన్న 32 మందికి ప్రభుత్వం అందించే సేవా పురస్కారాల పంపిణీలో మాట్లాడారు. ఆదిపూడి గ్రామానికి చెందిన వలంటీరు ఇమ్మానుయేలుకు సేవారత్నను బహూకరించడం అభినందనీయమన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు దండా కోటేశ్వరమ్మ, గ్రామ కార్యదర్శి కృష్ణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సేవలకు పురస్కారాలు

మేదరమెట్ల: అత్యుత్తమ సేవలు అందచేసిన వలంటీర్లకు పురస్కారాలను అందచేస్తున్నట్లు అద్దంకి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గం సమన్వయ కర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. కొరిశపాడులో ఐదుగురు వలంటీర్లకు సేవారత్న, 235 మందికి సేవా మిత్ర అవార్డులను అందచేశారు. నియోజకవర్గం పరిశీలకులు మారం వెంకారెడ్డి, తహసీల్దార్ సుశీల, ఇన్‌చార్జి ఎంపీడీవో ఓబులేసు, జెడ్పీటీసీ వెంకటరమణ పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డిని దర్శి సీఐ షేక్ షమీముల్లా బుధవారం రాత్రి స్థానిక పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వైఎస్సార్ సీపీ పరిశీలకుడు మారెం వెంకారెడ్డి ఉన్నారు.

జగనన్నను సీఎంగా చూడటమే లక్ష్యం


యడం బాలాజీని కలిసిన కారంచేడు నాయకులు


సమన్వయ కర్త బాలాజీకి అభినందనలు తెలియజేస్తున్న ఇంకొల్లు నాయకులు


మార్టూరు: అభినందనలు తెలుపుతున్న ఎంపీపీ శాంతి బాయి, బాబు నాయక్, రవిచంద్

కారంచేడు: రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో మన నేత, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చూడటమే మనందరి లక్ష్యంగా పనిచేద్దామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ నూతన సమన్వయకర్త యడం బాలాజీ అన్నారు. బుధవారం చీరాల్లోని ఆయన నివాసంలో ఆయనను కలిసేందుకు కారంచేడు నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తేళ్ళ చింపిరమ్మ, నూతలపాటి జోసేఫ్, షేక్ మీరావలి, పోతిన వాసు, పోతిన సూరిబాబు, గొట్టిపాటి పున్నయ్య, పేర్లి సుబ్బారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన యడం బాలాజీకి ఇంకొల్లు మండలానికి చెందిన పలువురు నాయకులు బుధవారం ఆయన నివాస గృహంలో కలిసి అభినందనలు తెలియజేశారు. ఆయనను కలిసిన వారిలో ఐటీసీ జనరల్ సెక్రటరీ అడపా సుధాకరరెడ్డి, స్టాఫ్, మండలంలోని వంకాయలపాడు గద్దల మహేష్, వైస్ సర్పంచ్ రామస్వామి రెడ్డి, సుబ్బారెడ్డి పాలెం సర్పంచ్ భవనం సురేష్ రెడ్డి, పూసపాడు సర్పంచ్ రాంబాబు, ఇడుపులపాడు సర్పంచ్ జక్రయ్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ కాసు పిచ్చిరెడ్డి, చింతగుంటపాలెం సర్పంచ్ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ వీరారెడ్డి ఉన్నారు.

మార్టూరు: మండలం నుంచి బుధవారం పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీని బుధవారం భారీగా నాయకులు కలిసి పరిచయం చేసుకొని అభినందనలు తెలియజేశారు. ఎంపీపీ శాంతి బాయి, ఉపసర్పంచ్ కాకోలు రామారావు, మండల పార్టీ కన్వీనర్ పఠాన్ కాలేషవలి, బాబు నాయక్, గర్నెపూడి రవిచంద్, సులేమాన్ పాల్గొన్నారు.

రాజ్య సభ సభ్యునిగా వైవీ ఎంపికపై హర్షం


నియామక పత్రం అందుకుంటున్న వైవీ సుబ్బారెడ్డి, పక్కన కుటుంబ సభ్యులు

మేదరమెట్ల: వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మేదరమెట్ల గ్రామ వాసి వైవీ సుబ్బారెడ్డి రాజ్య సభ సభ్యునిగా ఏకగ్రావంగా ఎన్నికయ్యారు. ఆయన బుధవారం రాజ్యసభ్యునిగా నియామక పత్రం అందుకున్న నేపథ్యంలో పలువురు నేతలు హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి, గ్రామ సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, నియోజకవర్గ పరిశీలకుడు ఆరం వెంకారెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్లు కోయి అంకారావు, యర్రం రత్నారెడ్డి, మాజీ సర్పంచ్ పేరం నాగలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు.

వైవీ మార్క్ అభివృద్ధి

వైవీ 2016లో ఒంగోలు ఎంపీగా.. నియోజకవర్గంలో విస్తృత సేవలు అందించారు. ఎన్నో అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు వెచ్చించి ప్రజల మన్ననలు పొందారు. 4 ఏళ్ల పాటు టీటీడీ చైర్మన్‌గా తిరుమలలో పలు సేవా కార్యక్రమాల్లో మార్పులు తెచ్చారు. అలాగే టీటీడీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు ఆలయాలకు నిధులు వెచ్చించి నిర్మాణాలు చేయించారు.

కష్టపడి పనిచేస్తే గుర్తింపు

మేదరమెట్ల: కష్టపడి చేసే నాయకులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గుర్తింపును ఇస్తాడని.. చెప్పిడానికి వైవీ సుబ్బారెడ్డిని రాజ్యసభకు పంపి గౌరవించడమే నిదర్శనమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన స్వగ్రామం మేదరమెట్లలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం సంబరాలు నిర్వహించారు. దీనిలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వైఎస్సార్, యర్రం చిన్న పోలిరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలోనే నియోజకవర్గంతోపాటు ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ జజ్జర ఈశ్వరమ్మ ఆనందరావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వీవీ భద్రారెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డి, జెడ్పీటీసీ టి. వెంకటరమణ, అనమనమూరు బొద్దువానిపాలెం సర్పంచ్లు సుబ్బయ్య, జంపు హరిబాబు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులున్నారు.


కేక్ కట్ చేసి పంచుతున్న హనిమి రెడ్డి, నాయకులు

నాగండ్లలో నేత్రదానం

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని నాగండ్లలో బుధవారం మృతి చెందిన చెరుకూరి కమలమ్మ (72) నేత్రాలను వారి కుటుంబ సభ్యులు దానం చేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు అవయవదాన కమిటీ వారికి సమాచారం అందించడంతో గుంటూరు శంకర నేత్రాలయం వైద్యులు దాత కార్నియాలను సేకరించారు. మృతురాలి కుటుంబ సభ్యులు భర్త వెంకటేశ్వర్లు, కుమారుడు సాంబశివరావు, కుమార్తెలు మామిళ్ళపల్లి అన్నపూర్ణ, కన్యాకుమారి, ఈదర పద్మావతి, చిలుకూరి నిర్మలాదేవి, బొడ్డు సామ్రాజ్యంకు రోటరీ క్లబ్ అవయవదాన కమిటీ సభ్యులు జెట్టి వెంకటేశ్వర్లు, సోమేపల్లి రామ్మోహనరావు, అధ్యక్ష, కోశాధికారులు కరి కమలేశ్వరరావు, చుండి సాంబశివరావు, సభ్యులు సతమకు సహకరించిన కుటుంబ సభ్యులను అభినందించారు.

క్రీడా సామాగ్రి అందజేత

పర్చూరు (చినగంజాం): రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో యద్దనపూడి మండలం పోలూరు గ్రామంలోని పర్చూరు శేషారత్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు క్రీడా పరికరాలను అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు బుధవారం బాలబాలికలు వినియోగించుకునే క్రీడా పరికరాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం తేళ్ళ రమేష్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు మానసిక వికాసానికి దోహద పడతాయని ప్రతి నిత్యం విద్యార్థుల చేత క్రీడలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాతలు క్రీడా పరికరాలను అందజేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. క్లబ్ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కోశాధికారి కోమటి ఆంజనేయులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మెగా డిజిటల్ మేళా

చీరాల అర్బన్: పట్టణంలో ప్రథం ఇన్ఫోటిక్ ఫౌండేషన్, ఐటీసీ సహకారంతో కోడ్ ఉన్నతి అనే ప్రాజెక్టును గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఏఆర్‌ఎం హైస్కూల్‌లో మెగా డిజిటల్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చీరాల ఎంఈఓ-1 పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎంఈఓ-2 సుధారాణి, కారంచేడు మండలం ఎంఈఓ మొలబంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన పలు నమూనాలను కంప్యూటర్ ద్వారా వివరించారు. మేళాలో పాల్గొన్న విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందించారు. ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్, ప్రథమ్ ఇన్ఫోటిక్ ప్రతినిధులు జి.లోకరాజు, వై.లక్ష్మీ భాస్కర్, లావణ్య, శివదినేష్, కృష్ణ, సల్మా పాల్గొన్నారు.

రాష్ట్ర మైనారిటీ కార్యదర్శిగా మస్తాన్‌వలి

మార్టూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శిగా మార్టూరుకు చెందిన గడ్డం షేక్ మస్తాన్ వలి నియమితులయ్యారు. బుధవారం రాత్రి తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఈ మేరకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం జగన్‌తో పాటు రీజనల్ కో-ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకట రమణారావు, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి యడం బాలాజీ, పార్టీ నాయకులు రావిరామనాథం బాబు, బత్తుల బ్రహ్మానంద రెడ్డికి మస్తాన్ వలి కృతజ్ఞతలు తెలిపారు.

సేవలకు ప్రతిరూపాలు వలంటీర్లు


వలంటీర్లకు పురస్కారాలను అందిస్తున్న కరణం వెంకటేష్

చీరాల: సేవే లక్ష్యంగా వలంటీర్ల పనితీరు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్‌ఆర్‌పీఎం హైస్కూల్ ఆవరణలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో చీరాల మున్సిపాలిటి పరిధిలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న వలంటీర్లు సేవా భావానికి ప్రతిరూపాలన్నారు. అనంతరం చీరాల మున్సిపాలిటిలో సేవా వజ్ర ఇద్దరికి, సేవా రత్న ఐదుగురికి, సేవా మిత్ర 491 మందికి అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, పలు విభాగాల నేతలు గుంటూరు మాధవరావు, గవిని శ్రీనివాసరావు, మల్లి వైష్ణవి, మల్లెల లలిత, పట్టెం డేవిడ్ మనోహర్, శిఖా సురేష్, చీమకుర్తి బాలకృష్ణ, ఎస్.అనిల్, చిలుకోటి శ్రీనివాసరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు, ఎస్.సత్యానందం, కమిషనర్ విజయసారధి, డీఈ ఐసయ్య, షేక్ మహిముద్, కె.విజయప్రకాష్, డొక్కా ప్రవీణ్, మల్లి హరీష్, చిరంజీవి మాస్టర్, షేక్ సుభాని, అమిత్, కట్టా గంగయ్య పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

చీరాల టౌన్: నియోజకవర్గంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించామని.. ఓటరు మార్పులు, చేర్పులు, ఓటరు క్లెయిమ్‌ల విచారణను నిష్పక్షపాతంగా చేస్తున్నామని.. చీరాల తహసీల్దార్, అదనపు ఎన్నికల అధికారి కె.నాసయ్య సూచించారు. బుధవారం చీరాల తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఏఈఆర్వో సమావేశాన్ని నిర్వహించారు. అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేయవచ్చన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎన్నికల్లో వినియోగించే వీవీ ప్యాడ్స్, ఈవీఎంలు భద్ర పరిచేందుకు సెయింటాన్స్ ఇంజినీరింగ్ కళాశాలను ఎంపిక చేశామని తెలిపారు. డీటీలు సురేష్, ఆదినారాయణ, బీజేపీ, టీడీపీ, సీపీఎం, జనసేన, బీఎస్పీ నాయకులున్నారు.

మౌలిక వసతుల కల్పన ముఖ్యం


సిమెంట్ రోడ్డు శంకుస్థాపనలో ఎమ్మెల్యే కరణం బలరాం

చీరాల టౌన్: నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీలో మౌలిక వసతులు కల్పించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు. బుధవారం దేవాంగపురి పంచాయతీలోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద రూ.7లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు ఎమ్మెల్యే కరణం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బలరాం మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీలోని శివారు కాలనీల్లో సైతం సిమెంట్ రోడ్లు, మౌలిక వసతులు కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యనిస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయడంతో పాటు ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామన్నారు. సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం జగనన్న సహకారంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు అంతా కృషి చేయాలన్నారు. తన కుమారుడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను ఆదరించి ఎన్నికల్లో గెలుపునకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, బి.సుబ్బారావు, ఎల్.శ్రీధర్, గంగయ్య, ప్రసాద్, లవకుమార్, ధనుంజయ్, హనమంతరావు, భోగేశ్వరరావు, సురేంద్ర,అశోక్, బాలసుబ్రమణ్యం ఉన్నారు.